# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 03-05-2024**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2024-05-03 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2024-05-04 | 2024-05-05 | 2024-05-06 | 2024-05-07 | 2024-05-08 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 0.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 45.5 | 44.3 | 43.9 | 43.0 | 42.0 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 28.2 | 27.8 | 28.0 | 27.7 | 26.8 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 67 | 71 | 28 | 25 | 67 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 38 | 36 | 34 | 35 | 32 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 8 | 8 | 8 | 8 | 8 |
| గాలి దిశ (డిగ్రీ) | 200 | 210 | 230 | 210 | 210 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 3 | 4 | 3 | 4 | 3 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి గరిష్ఠ ఉష్ణోగ్రత 43-45 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 27-28 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుతం అధిక ఉష్ణోగ్రతలు వుండే అవకాశం ఉన్నందున అన్ని వయసుల పశువులు ఉష్ణ తాపానికి గురి కాకుండా ఎండ తీవ్రత లేకుండా అనుకూలంగా పశువుల కొట్టాలలో కట్టి వసతి కల్పించాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

అధిక ఉష్ణోగ్రత, వేడి గాలులు ఉండే అవకాశము ఉన్నందున పంటలకు క్రమబద్ధ నీటి తడులు ఉదయం లేక సాయత్రం సమయాలలో అందించాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | 1. వేసవి వేరుశనగగా ఏప్రిల్ మాసంలో వేరుశనగ విత్తే రైతులు పంటలో రసం పీల్చు పురుగులు మరియు మొదలు కుళ్ళు శిలీంధ్రం తెగులు ఆశించకుండా విత్తనశుద్ధి తప్పకుండా చేయాలి. ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్. 2 మీ.లీ. + 4 మీ.లీ. నీరు కిలో విత్తనానికి చొప్పున కలిపి అరగంట నీడలా ఆరబెట్టి తరువాత టెబుకోనజోల్ 1 గ్రా. (లేదా) మ్యాంకో జెబ్ 3 గ్రా. కిలో విత్తనానికి చొప్పున కలిపి విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. 2. ప్రస్తుతం అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా రబీ వేరుశనగ కోత చేపట్టుతున్న రైతులు విత్తనం |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| | కొరకు వాడు కాయలను వేసవిలో నేరుగా మధ్యాహ్నం వరకు నీడలో ఆరబెట్టి కాయలో తేమ శాతం 9% వరకు ఉండేలా చూడాలి. |
| వరి | ప్రస్తుత వాతావరణం వరిలో ఆకుముడుత మరియు కాండం తొలుచు పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా.(లేక) రైనాక్సిపైర్ 0.3 మి.లీ./లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| చెఱకు | 1. అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా చెరకు పంటలో బెట్ట పరిస్థితులు రాకుండా పంట నీటి ఎద్దడికి గురి కాకుండా క్రమబద్ధమైన నీటి తడులు ఇవ్వాలి. 2. పీక పురుగు ఆశించినట్లయితే నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ./ లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మావిడి | • మార్కెట్లో అధిక ధర పలికే రకాలలో కాయలకు సంచులు కట్టడం ద్వారా పండు ఈగ, టెంక పురుగు మరియు అధిక ఉష్ణోగ్రతల నుంచి కాపాడటమే కాక కాయలు మంచి రంగు తేరుటకు అవకాశం వుంది. • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు పిందె రాలుట అధికంగా ఉన్నట్లయితే నివారణగా ప్లానోఫిక్స్ 1 మి.లీ./ 4.5 లీ. నీటికి చొ.న కలిపి మొగ్గ మరియు పూతపై పిచికారి చేసుకోవాలి. |
| మిరప | • ప్రస్తుతం పొడి వాతావరణం నెలకొని ఉన్నందున పైముడత మరియు క్రింది ముడత ఆశించే అవకాశం వుంది. నివారణగా ఫాసలోన్ (జోలోన్) 3 మి.లి. (లేక) డైఫెంతియురాన్ 1 గ్రా. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| వాటర్ మెలోన్ | ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు దోస మరియు పుచ్చ పంటలలో తామర పురుగులు ఆశించి వైరస్ తెగుళ్ళు వ్యాపింపజేసే అవకాశం వుంది. తామర పురుగుల నివారణగా స్పైనోసాడ్ 0.3 మి.లీ./ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |

## పశువులు ప్రత్యేక సలహా:

| పశువులు | పశువులు ప్రత్యేక సలహా |
|---|---|
| కా | • ప్రస్తుతం అధిక ఉష్ణోగ్రతలు వుండే అవకాశం ఉన్నందున అన్ని వయసుల పశువులు ఉష్ణ తాపానికి గురి కాకుండా ఎండ తీవ్రత లేకుండా అనుకూలంగా పశువుల కొట్టాలలో వసతి కల్పించాలి. • గాలి, వెలుతురు ప్రసరించేలా, పాకలో చల్లని వాతావరణం ఉండేలా పాకాల ఇరువైపులా గోనె పట్టాలను వేలాడదీసి నీటితో తడపాలి. • త్రాగుటకు శుభ్రమైన చల్లని తాగునీటిని, గంజి, జావ వంటి సులభంగా జీర్ణమయ్యే ఆహారాన్ని అందించాలి. ఎండు మేతలను యూరియా ద్రావణంలో సుపోశకం చేసి మేతగా అందివ్వాలి. • మినరల్ మిక్సర్, ఉప్పు కలిపిన ద్రావణం ఇవ్వడం, సమీకృత దాణా అందించడం, మేతలో పోషక విలువలు తగు పాళ్లలో ఉండేలా చూసి దాణాలో పొటాషియం మరియు సోడియం మోతాదును పెంచాలి. • పశువులను మేత కొరకు ఉదయం 6 నుంచి 10 గంటల వరకు మేతకు పంపడం మంచిది. |

## కోళ్లు ప్రత్యేక సలహా:

| కోళ్లు | కోళ్లు ప్రత్యేక సలహా |
|---|---|
| చికెన్ | • అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున ఉష్ణోగ్రతలను నియంత్రించేలా షెడ్లలో స్ప్రింక్లర్లను అమర్చి ఉష్ణోగ్రతలు పెరగకుండా చూడాలి. • షెడ్లపై కొబ్బరి మట్టల వంటి వృక్ష సంబంధ వ్యర్థాలతో కప్పాలి. • అన్ని వయసుల కోళ్ళకు చల్లటి త్రాగు నీరు అందుబాటులో ఉంచి గాలి, వెలుతురు ప్రసరించేల జాగ్రత్త వహించాలి. షెడ్లలో అమ్మోనియా వాసన రాకుండా ఫ్యాన్లు మరియు కూలర్లు అమర్చి చల్లని సమయాల్లో ఆహారాన్ని అందించాలి. |